# సింగిల్ పేజీ కథలు

## పాఠం

ఉన్నవాళ్లింట్లో ఫంక్షన్ అం అక్కడి ఏర్పాట్లు కూడా ఉన్నతంగానే వుంటా ు. డాబు, దర్పంతో అక్కడికి వచ్చే మనుషులూ న్నతంగానే వుంటారు. పార్కింగ్ ప్లేస్‌లో రకర ు మోడ ల్స్‌లో ఖరీదైన కార్లు దర్శనమిస్తాయి. పట్టెడంత జరీ బార్డర్ పట్టుచీరలు, ఒళ్ళంతా దిగే కున్న నగ లతో వస్తారు ఆడవాళ్ళు. సూటు, ాస్‌లెట్, చేతిలో సెల్‌ఫోన్‌తో మగవాళ్ళు దర మిస్తారు. అలాంటి వాతావరణంలో ఏ ఒక్క , ఇద్దరో మామూలు మనుషులు వుంటే వా పరిస్థితి, మనస్థితి ఎలా వుంటుంది?

కుసుమ చాలా సాదా సీదా ఇల్లా భర్త ఓ

కూతురు నీలిమ తన కూతురు ఎంగేజ్‌మెంట్ అని ఫోన్ చేసి పిలిచింది. 'వెళ్ళాలా వద్దా?' అనుకుంటూనే వెళ్ళకపోతే బాగుండదని వచ్చింది. నీలిమ లెవెల్, తన లెవెల్ ఒకటి కాదు. ఆమె భర్త ఉన్నతమైన హోదాలో ఆఫీసు వాళ్ళిచ్చిన కారు, బంగళా, నౌకర్లతో అంతెత్తున ఉన్నాడు. ఆ అహం భావం నీలిమలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. తమ హోదాకు తగినవాళ్ళు తప్ప మామూలు మనుషులు ఆమె కళ్ళకు ఆనరు. అందుకే ఫంక్షన్



ప్రయివేట్ కంపెనీలో క్లర్క్‌గా పనిచేస్తు ే, ఈమె ఓ చిన్న స్కూలులో టీచరుగా పనిచేస ది. పొద రిల్లు లాంటి ఓ చిన్న ఇల్లు, రామల ల్లాంటి ఇద్దరు కొడుకులు, ఓ స్కూటర్ మెళ్ళో పుస్తెలు... నల్లపూసలు, చేతికి రెండు జులు ఇవి కుసుమ వివరాలు. చిన్న అంచు కా గద్వాల్ చీర కట్టుకుని, ముఖాన పైసా అంత ుంకుమ బొట్టు పెట్టుకుని, పొడవాటి జడల కనకాంబ రాలు తురుముకుని ఫంక్షన్‌కు వచ్చిం కుసుమ. భర్తతో స్కూటర్‌మీద వచ్చి ఫంక్షన్‌హా ముందు దిగుతున్నప్పుడే అక్కడ తడుగడుక్కీ నిపిస్తున్న కార్లను చూసి కొంచెం ఇబ్బంది పడిం లోపలికి వెళుతూవుంటే మనసులో అదోరకమై వెలితి, బిడియంతో ఏదోలా అనిపించింది. పె ాన్నగారి

అటెండ్ అయ్యే విషయం అంతగా ఆలోచించింది కుసుమ. తీరా వచ్చాక తనను పలకరించే వాళ్ళు ఎవరూ అక్కడ కనిపించలేదు. మెడలో రూబీ నెక్లెస్, చేతులకు రూబీ గాజులు, వాటికి మ్యాచ్ అయ్యే కంచీవరం చీర కట్టుకున్న ఒకామె తనను వింతగా చూడటం గమనించి సిగ్గుతో ముడుచుకుపోయింది కుసుమ. మరో బాబ్డ్ హెయిర్ స్లీవ్‌లెస్ లేడీ ఉండబట్టలేక ''హలో! నీలూకి మీరేమవుతారు? ఫ్రెండా, గెస్టా?'' అని ఇంగ్లీషు తప్ప తెలుగు రానిదానిలా మాటలు తడుముకుంటూ అడిగింది.

''గెస్టని'' క్లుప్తంగా సమాధానం చెప్పింది కుసుమ.

''ఓ! అనుకున్నాను'' అంది ఆమె.

'అలా అనటంలో ఆమె ఉద్దేశ్యం గెస్ట్‌లలో అన్ని కేటగిరీల వాళ్ళూ వుంటారు గనుక తను కింది వరస కేటగిరీ అనా' అనిపించింది కుసుమకు.

అసలు ఫంక్షన్‌కు పిలిచిన నీలిమ చాలా బిజీగా అటూ ఇటూ తిరుగుతూ అందరితో నవ్వుతూ మాట్లాడుతూ అనుకోకుండా తను కనిపించగానే, ''హాయ్ కుసుమా వచ్చావా!'' అని మాత్రం వెళ్ళిపోయింది. కుసుమకు బోర్‌గా అనిపించింది. తను అక్కడ ఒంటరిదాన్నయిపోయానన్న భావం కలిగి ఇక వెళ్ళిపోదామనిపించింది. అలాంటి సమయంలో అక్కడికి ఒకామె వచ్చి ''హలో మేడమ్! నాపేరు స్వాతి. ఈ ఫంక్షన్‌కు వచ్చిన అనామకులలో మీతోపాటు నేనూ ఒకదాన్ని. సారీ. అతి చనువు తీసుకుంటున్నట్లున్నాను. ఇందాకటి నుంచీ మిమ్మల్ని గమనిస్తున్నాను. ఇక్కడ మీ పరిస్థితి, నా పరిస్థితి ఒకేలా ఉందనిపించి మీకు కంపెనీ ఇచ్చి మీనుండి కంపెనీ తీసుకుందామని వచ్చాను'' అంది ఆమె గలగలా మాట్లాడుతూ.

అప్పుడు ఆమెవంక నింపాదిగా చూసింది కుసుమ. చామనఛాయ రంగులో కళగల ముఖంతో స్నేహభావం ఉట్టిపడుతున్న కళ్ళతో చాలా సింపుల్‌గా వుంది ఆమె. కుసుమకు ప్రాణం లేచివచ్చినట్లయి ఫ్రెండ్లీగా చేయికలిపింది ఆమెతో.

''నాపేరు కుసుమ'' అని తనను తాను పరిచయం చేసుకుంది.

''ఈ పార్టీలో మనం ఇద్దరం డిటో అయినా మీకు, నాకు తేడా వుంది ఒక విషయంలో. నేను ఏ నగలూ వేసుకుని రాకపోయినా, ఖరీదైన చీర కట్టుకోకపోయినా అందరితో ఏ సంకోచం లేకుండా కలిసిపోతున్నాను. నాలో ఏ కాంప్లెక్సూ లేదు. మీరు మాత్రం ఇన్‌ఫీరియర్‌గా ఫీలవుతూ మొగ్గలా ముడుచుకుని పోతున్నారు. కుసుమగారూ! ఎక్కువ తక్కువ తేడాలు మనం కల్పించుకున్నవే. నా మటుకు నాకు ఇక్కడ వున్న ఇంతమంది ఆడవాళ్ళు కూడా మీకన్నా ఏ విషయంలో గొప్ప కాదనిపిస్తుంది. మీకు చిరునవ్వే పెట్టని ఆభరణం. మీ సింప్లిసిటీయే మీ వ్యక్తిత్వానికి ఓ మచ్చుతునక. 'ఈ మెరుపుల బతుకులు మనకెందుకు, మనం స్వచ్ఛమైన మంచు తడిసిన మల్లెపూలం' అని ఒకసారి మనకు మనం అనుకోగలిగితే ఇక ఏ కాంప్లెక్సులూ మన దరిచేరవు. అందరినీ ప్రేమించే అందమైన మనసును మించిన అలంకారం మనిషికి మరొకటి లేదు. అది మీకుందని మిమ్మల్ని చూసిన ఎవరైనా మొదటి పరిచయంలోనే ఇట్టే చెప్పేస్తారు. ఇంకెందుకండీ మీకు కాంప్లెక్స్.

గర్వంగా నలుగురితో కలిసిమెలిసి తిరగండి'' అంది స్వాతి.

అంత చనువుగా అలా మాట్లాడుతున్న స్వాతిని ఆశ్చర్యంగా చూస్తుంటే తనలో లేనిది ఆమెలో వున్నది ఏమిటో అర్థమయింది కుసుమకు. ఆమెలో ఉన్నది ఆత్మవిశ్వాసం. అది తనలో లేదు. దాని స్థానంలో ఆత్మన్యూనత వుంది. దాన్ని జయించటానికి ఈ రోజు స్వాతి పలుకులు స్వాతి చినుకుల్లా తన మనసులో వర్షించి మనసును కడిగిన ముత్యంలా చేసాయి.

ఇప్పుడు తృప్తిగా వుంది కుసుమకు. మనసంతా హాయిగా వుంది. ఏ బెరుకూ, ఏ బిడియమూ ఆమె దరికి చేరటం లేదు. 'ఏదయినా మన ఆలోచనా విధానాన్ని బట్టి వుంటుంది. తనను తాను గౌరవించుకోలేని వ్యక్తిని ఈ సమాజంలో ఎవ్వరూ లక్ష్యపెట్టరు. చులకనగా చూస్తారు' అన్న విషయం అనుభవం మీద తెలుసుకున్న కుసుమకు జీవితంలో ఒక పాఠం నేర్చుకున్నట్లయింది.

-కొఠారి వాణీచలపతిరావు
(హైదరాబాద్)

# కిం కర్తవ్యం!

ఫోనులో పిడుగులాంటి వార్త విన్న నేను నివ్వెరపోయాను. ఒక్కక్షణం ఏం చేయాలో తోచలేదు. నా మనసులో విపరీతమైన ఆందోళన, అలజడి నెలకొన్నాయి. కొద్దిసేపటికి తేరుకుని రామారావు ఇంటివైపు హడావుడిగా బయలుదేరాను.

నిజానికి రామారావు ఇంటికి ఇవాళ ఉదయమే వెళ్లవలసి వుంది. నాకు అతను మరీమరీ చెప్పాడు పెళ్లికి ఒక రోజు ముందే రమ్మని. అయితే కొన్ని ముఖ్యమైన పనుల వల్ల ఇప్పటివరకూ వీలుపడలేదు. ఇక బయలుదేరతాననగా ఈ వార్త. రామారావు ఇంటిఫోన్ డెడ్ అవటంతో, నా ఫోన్ నంబర్ వాళ్లవద్ద ఉండటంతో నాకు ఫోన్ చేశారు. అయితే నేను రిసీవ్ చేసుకున్న మెసేజ్ ఈ పరిస్థితిలో ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు.

రామారావు నా చిన్ననాటి మిత్రుడు. అంతేకాదు, ఇద్దరం ఒకే ఆఫీసులో పనిచేస్తున్నాం. అతని ఇల్లు మా ఇంటికి ఓ రెండు వీధుల వతల మాత్రమే!

అతని ఇల్లు సమీపిస్తున్న కొద్దీ నాలో అలజడి ఎక్కువ కాసాగింది. ఇంటిముందు రంగురంగు దీపాలతో షామియానా కళకళలాడుతోంది. మంగళవాయిద్యాల హోరుతో పెళ్లిపందిరి చాలా హడావుడిగా వుంది.

ఇలాంటి శుభసమయంలో నేను మోసుకొచ్చిన వార్త చెప్తే ఏమవుతుంది? నాలో నేనే ప్రశ్నించుకున్నాను. ఈ పెళ్లి ఆగిపోవచ్చు! అప్పుడు ఈ సందడి, యీ సంబరం ఏమవుతాయి? ఈ వార్త ఎలా చెప్పాలా అని నాలో నేను మథనపడసాగాను. నా కర్తవ్యమేమిటి?

ఇలా మనసు పరిపరి విధాల పోతుండగా, నేను పెళ్లి పందిట్లోకి ప్రవేశించాను.

"ఏరా పొద్దున్ననగా వస్తానన్నావు! ఇప్పుడా రావడం?" నిష్ఠూరమాడాడు రామారావు.

"ఏం చేయనురా! కొన్ని ముఖ్యమైన పనుల వల్ల ఎంతనుకున్నా వీలుకాలేదు" అంతకు మించి ఏమి మాట్లాడాలో నాకు తోచలేదు.

"పోనీ ఇప్పటికైనా వచ్చావు. అదే సంతోషం" అని నన్ను అక్కడున్న వాళ్లందరికీ పరిచయం చెయ్యనారంభించాడు.

అన్యమనస్కంగా నేను రామారావు వెంట తిరిగాను.

పరిచయాలయ్యాక నేను అక్కడున్న కుర్చీలో కూలబడ్డాను. రామారావుకి ఈ వార్త ఎలా చెప్పాలో అర్థంకాక నాలో నేను మథనపడుతూ!

రామారావు హడావిడిగా తిరుగుతూ అందర్నీ రిసీవ్ చేసుకుంటున్నాడు.

శ్రీమతి, పిల్లలు పెళ్లిసందడిలో వున్నారు. అయితే




వాళ్లు నన్ను ఇంకా గమనించలేదు. నేను ఆలోచనలతో తలమునకలుగా వున్నాను.

వారం క్రితం రామారావు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

"ఏంటోరా! ఇవాళ రేపు ఆడపిల్లల పెళ్లి చేయడమంటే మాటలు కాదురా! నీకేం, ఇద్దరూ మగపిల్లలు, అదీ ఇంకా చిన్నవాళ్లు కూడాను!" అంటూ.

"అమ్మాయి పెళ్లి ఎంత లేదన్నా దగ్గర దగ్గర రెండు లక్షలరూపాయలు ఖర్చు తేలింది. నా సేవింగ్స్, పిఎఫ్, లోను ఇతరత్రా అప్పులు కలిపినా ఇంకా ఓ పాతిక వేలు తగ్గుతున్నది!" దిగులుగా అన్నాడు.

వాడికి అప్పుడు నేను భరోసా ఇచ్చాను.

"ఆ పాతిక వేలు నేను సర్దుతాలే, ఏం బాధపడకు! నీకు వీలున్నప్పుడే తిరిగి ఇద్దువుగానిలే" అన్నాను.

పాపం! రామారావు ఎంత అప్పుచేశాడో ఈ పెళ్లికి.

నేను స్థిమితపడి ఆలోచించసాగాను. నేను ఇప్పుడు గనుక ఈ వార్త చెప్తే పెళ్లి ఆగిపోతుంది. ఎంతో శ్రమ, ప్రయాసకోర్చి, అప్పుల పాలై మరీ ఈ పెళ్లి చేస్తున్నాడు రామారావు. పెళ్లి ఉన్న పళంగా ఆగిపోతే అతని పరిస్థితి ఏమిటి? మళ్లీ డబ్బులు సమకూర్చుకోగలడా! రసాభాస తట్టుకోగలడా? ఇప్పుడు నేను మౌనంగా ఉన్నానంటే పెళ్లి జరిగిపోయిన తర్వాత ఈ వార్త తెలిస్తే ఇంకేం ఫర్వాలేదు.

సందడి పెరిగింది. మంగళవాయిద్యాలు హోరుమంటున్నాయి. అతిథులు పెరిగారు. నేను ఓ నిశ్చయానికి వచ్చి ఈ విషయం చెప్పకూడదనుకుని లేచి పెళ్లి పనుల్లో సహాయపడటానికి వెళ్లాను.

భోజనాలప్పుడు "పెళ్లికి బంధువులు అందరూ వచ్చారు! మా అన్నయ్య ఒక్కడే రాలేదు. దూరాభారమైనా వస్తాడనుకున్నాను" బాధపడ్డాడు రామారావు.

ముద్ద దిగలేదు నాకు. మంచి నీళ్ళు అందుకుని ముఖాన చిర్నవ్వు పులుముకుని అన్నాను.

"ఏవో ఇబ్బందులు వల్ల రాలేకపోయి ఉంటాడు. లేకపోతే నీవన్నా, అమ్మాయి అన్నా అతనికి చాలా అభిమానం కదా!" అని.

"అంతే అయి ఉంటుందిలే!" అనేసరికి నేను గాఢంగా నిట్టూర్చాను.

పెళ్లికి కారులో బయలుదేరుతూ, దారిలో కారుకి ఏక్సిడెంటై వదిన, పిల్లలు క్షేమంగా ఉన్నా తన అన్నయ్య పోయాడన్న సంగతి తెలిస్తే ఏమవుతాడో రామారావు అనుకున్నాను. దిగులుగా నేను ఫోన్‌లో వచ్చిన వార్త నెమరువేసుకుంటూ.

ఏది ఏమైనా నేను చేసిన పనిలో నాకు తప్పుకనిపించలేదు.

-డి.వి.శ్రీప్రసాద్
(బలంగీర్, ఒరిస్సా)